క్లుప్తంగా

రైతు సంఘం నూతన కమిటీ ఎన్నిక

అలంపూర్ రూరల్ : పట్టణంలోని రైతు సంఘం కార్యాలయంలో బుధవారం 11మంది సభ్యుల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ సభ్యుడిగా నాగర్జున్ రెడ్డి, వెంకటనారయణ రెడ్డి, కామేష్, లక్ష్మన్న, ధర్మరాజు, రవి, వెంకటేశ్వర్లు, తిమ్మప్ప, రమేష్, నరేష్‌గౌడ్, కుర్మన్నలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో రైతులు రఘుప్రసాద్, మద్దిలేటి స్వామి, బ్రహ్మేశ్వర్‌రెడ్డి, కృష్ణమనాయుడు, షఫి అహ్మద్, ఎండీ ఖాసీం, పెద్ద చెంచన్న తదితరులు ఉన్నారు.

ప్రజా వేదికను విజయవంతం చేయాలి

అయిజ: మండల పరిషత్ కార్యాలయం ఎదుట 15న నిర్వహించనున్న ప్రజా వేదికలో ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని ఎంపీడీఓ సాయిప్రకాష్ బుధవారం ఒక ప్రకటనలో కోరారు. ఉపాధిహామీ పథకం ద్వారా నిర్వహించిన పనులకు సంబంధించి మండలంలోని 28 గ్రామ పంచాయతీల్లో ఈ నెల 6 నుంచి 14వరకు సామాజిక తనిఖీ చేసినట్లు తెలిపారు. దానికి సంబంధించి శనివారం మండల పరిషత్ కార్యాలయం ఎదుట నిర్వహించనున్న ప్రజా వేదికలో అధికారులు, ప్రజాప్రతినిధులు, ఉపాధిహామీ కూలీలు, లబ్ధిదారులు పాల్గొనాలని కోరారు.

వ్యర్థ పదార్థాలను తొలగించండి

అయిజ: పట్టణంలోని నివాస గృహాలముందు ఉన్న వ్యర్థ పదార్థాలను తొలగించి రోడ్లను శుభ్రపరుచాలని మున్సిపల్ చైర్మన్ చిన్న దేవన్న సిబ్బందిని ఆదేశించారు. బుధవారం ఉప్పలదొడ్డి, కొత్తపేట కాలనీల్లో రోడ్లపై ఉన్న మట్టిదిబ్బలు, రాళ్లను యంత్రాలతో తొలగింపజేశారు. కార్యక్రమంలో మున్సిపల్‌వార్డు ఆఫీసర్ భరత్, ఇన్విరాన్మెంటల్ ఇంజనీర్ సురేష్, వాటర్ లైన్‌మెన్ నర్సింహులు పాల్గొన్నారు.

ఆత్మీయ సమ్మేళనానికి తరలిన కార్మికులు

రాజోళి: గౌడ ఆత్మీయ సమ్మేళనానికి మండలంలోని గీతా కార్మికులు, గౌడ సంఘం నాయకులు బుధవారం తరలివెళ్లారు. మంత్రి శ్రీనివాస్‌గౌడ్ హాజరైన ఈ కార్యక్రమానికి మండల కేంద్రం రాజోళితోపాటు, మాన్‌దొడ్డి, ముండ్లదిన్నె తదితర గ్రామాల నుంచి వాహనాల్లో తరలివెళ్లారు. గీతా కార్మికులు తాము ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకొచ్చినట్లు తెలిపారు.

అదుపుతప్పి బొలెరో వాహనం బోల్తా..

ఉండవెల్లి: మండలంలోని జాతీయ రహదారిపై పుల్లూరు శివారులోని టోల్‌గేట్ వద్ద కూరగాయాల లోడ్‌తో వెళ్తున్న బొలెరో వాహనం అదుపుతప్పి బోల్తా పడడంతో డ్రైవర్ రంగస్వామికి స్వల్పగాయాలైనట్లు స్థానికులు తెలిపారు. బుధవారం అనంతపురం జిల్లా నుంచి హైదరాబాద్‌కు కూరగాయలను తరలిస్తుండగా బ్రేక్ పడకపోవడంతో అదుపు తప్పి బొలెరో బోల్తా పడినట్లు స్థానికులు పేర్కొన్నారు.

బీఎస్పీ ఇంటింటి ప్రచారం

శాంతినగర్ : ఎన్నికలు సమీపిస్తుండటంతో బీఎస్పీ నాయకులు ఇంటింటి ప్రచారం చేశారు. బుధవారం మండల పరిధిలోని బుడమర్సులో ఇంటింటికీ వెళ్లి బీఎస్పీ అధికారంలోకి వస్తే నిరుపేదలకు కలిగే ప్రయోజనాల గురించి వివరించారు. నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి రవిచందర్, లక్ష్మన్న, జలంధర్, యువరాజు, యుగంధర్, చందు పాల్గొన్నారు.

నూతన ఎస్‌ఐగా అశోక్‌బాబు

ఎర్రవల్లిచౌరస్తా: ఇటిక్యాల నూతన ఎస్‌ఐగా బాధ్యతలు చేపట్టిన అశోక్ బాబును బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు కొప్పుల లక్ష్మినారాయణ రెడ్డి బుధవారం కలిశారు. ఈ సందర్భంగా పీఎస్‌లో ఎస్‌ఐని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. మండల ప్రజలకు ఎల్లప్పుడూ భద్రతను కల్పించి.. శాంతి భద్రతల పరిరక్షణకోసం తనవంతు కృషిచేయాలని ఆయన ఎస్‌ఐని కోరారు. ఆయనతోపాటు బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు ఉన్నారు.

ఎస్‌ఐగా శివానందంగౌడ్ బాధ్యతల స్వీకరణ

ధరూరు : మండల ఎస్సైగా శివానందం గౌడ్ బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేసిన ఎస్‌ఐ కర్నె శేఖర్‌రెడ్డి ఇటీవలే బదిలీపై వెళ్లడంతో బల్మూర్ మండలంలో పనిచేసిన శివానందం గౌడ్ బుధవారం స్థానిక పోలీస్‌స్టేషన్లో బాధ్యతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన సాక్షితో మాట్లాడారు.. మండలంలో శాంతి భద్రతలకోసం ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. బాధ్యతలు తీసుకున్న ఎస్‌ఐని పోలీస్‌స్టేషన్ సిబ్బంది సన్మానించారు.

పట్టణంలో తాగునీటి ఎద్దడి

అయిజ: మిషన్ భగీరథ పథకం ద్వారా ఏర్పాటుచేసిన ఓవర్ హెడ్ ట్యాంక్ రిపేర్‌లో ఉండడంతో సోమ, మంగళ, బుధవారాల్లో పట్టణంలో తాగునీటి ఎద్దడి ఏర్పడింది. దాంతో పట్టణ ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ విషయంపై మున్సిపల్ ఏఈ గోపాల్‌ను వివరణ కోరగా ఓవర్ హెడ్ ట్యాంక్ మరమ్మతు పనులు ఉండటంతో తాగునీటి సరఫరాకు ఆటంకం కలిగిందని గురువారం నుంచి తాగునీటి సరఫరా కొనసాగుతుందన్నారు.

ఆశీర్వదించండి.. భవిష్యత్ మనదే

- రాష్ట్ర ఎక్సైజ్, టూరిజం, క్రీడా శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్
- అలంపూర్ చౌరస్తాలో గౌడ ఆత్మీయ సమ్మేళనం
- హాజరైన మంత్రి, రాష్ట్ర అధికార ప్రతినిధి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ, రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్‌లు, గౌడ సంఘం నాయకులు


గౌడ్ ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

అలంపూర్ : రాబోయే ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పార్టీని ఆశీర్వదించండి భవిష్యత్ మనదేనని రాష్ట్ర ఎక్సైజ్, టూరిజం, క్రీడా శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. బుధవారం స్థానిక ఏజీఆర్ ఫంక్షన్ హాల్‌లో గౌడ ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి మంత్రి శ్రీనివాస్‌గౌడ్, రాష్ట్ర ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామీరెడ్డి, ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ అధికార ప్రతినిధి మందా జగన్నాథం, ఎమ్మెల్యేలు డాక్టర్ వీఎం అబ్రహం, బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, స్పోర్ట్స్ అథారిటీ రాష్ట్ర చైర్మన్ ఆంజనేయగౌడ్, టూరిజం కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ గెల్లు శ్రీనివాస్ యాదవ్, వినియోగదారుల ఫోరం చైర్మన్ గట్టు తిమ్మప్ప, రాష్ట్ర, జిల్లా గౌడ సంఘం నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. ముందుగా జోగుళాంబ తల్లిని దర్శించుకుని ఆత్మీయ సమ్మేళానికి వచ్చినట్లు పేర్కొన్నారు. మంత్రిగా తొలిసారిగా జోగుళాంబ అమ్మవారికే నిధులు కేటాయించినట్లు తెలిపారు. ప్రపంచంలో ఎక్కడ చూసిన గుట్టలు కనిపిస్తాయన్నారు. కానీ నడిగడ్డలో ఎక్కడ గుట్ట కనిపించదన్నారు. ఎటూ చూసిన బంగారంలాంటి సారవంతమైన భూములు ఒకవైపు తుంగభద్ర మరో వైపు కృష్ణానది మధ్యలో హారంగా నడిగడ్డ ఉంటుందన్నారు. వందల సంవత్సరాల క్రితం జోగుళాంబ అమ్మవారి ఆలయాన్ని నిర్మించారన్నారు. ఈ ప్రాంతంలో ఉమ్మడి రాష్ట్రంలో తాగడానికి నీళ్లు ఉండే పరిస్థితులు లేవన్నారు. గౌడల వృత్తి కల్లుగీయడంగా ఉందన్నారు. ఆలాంటి కల్లును కాంగ్రెస్ పభుత్వం నిషేధించిందన్నారు. గౌడ కుటంబాలు ఎదుగుదలను చూసి ఓర్వలేకనే కుల వృత్తులను నాశనం చేశారన్నారు. ఈనాడు బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో అలాంటి పరిస్థితులు లేవన్నారు. సీఎం కేసీఆర్ పేదవర్గాల సంక్షేమానికి కృషి చేశారన్నారు. కేసీఆర్ నాయకత్వంలో బీసీలు అభివృద్ధిలోకి వస్తున్నారని ఈ వర్గాల చిచ్చుపెట్టడానికి చూస్తున్నారన్నారు. బడుగు, బలహీన వర్గాలను మరోసారి మోసం చేయడానికి వస్తున్నారన్నారు. అన్నీవర్గాల వారు ఆలోచన చేయాలన్నారు. దళితులకు దళిత బంధు, గౌడలకు మద్యం దుకాణాల్లో రిజర్వేషన్లు, సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాన్ని ఆవిష్కరించారన్నారు. అన్నీ వర్గాల అభివృద్ధికి సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారన్నారు.

దేశానికి రోల్ మాడల్ : ఎమ్మెల్యే అబ్రహం

సీఎం కేసీఆర్ దేశానికి ఒక రోల్ మాడల్‌గా ఎమ్మెల్యే డాక్టర్ అబ్రహం పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు దేశంలో ఎక్కడ అమలు కావడం లేదన్నారు. రైతుల బంధు, రైతు భీమా అందించిన రైతు బాంధవుడు సీఎం కేసీఆర్ అన్నారు.

ఆత్మీ సమ్మేళనం ఒక పండగ: స్పోర్ట్స్ అథారిటీ రాష్ట్ర చైర్మన్

గౌడ ఆత్మీయ సమ్మేళనం ఒక పండగలాగ ఉందని స్పోర్ట్స్ అథారిటీ రాష్ట్ర చైర్మన్ ఆంజనేయులు గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. నడిగడ్డ అందమైన ప్రాంతంగా కొనియాడారు.

బీసీలంత ఐక్యంగా ఉండాలి : వినియోగదారుల ఫోరం చైర్మన్

జిల్లాలోని బీసీలు ఐక్యంగా ఉండాలని వినియోగదారుల ఫోరం చైర్మన్ గట్టు తిమ్మప్ప అన్నారు. ఇతర పార్టీలు చెప్పే మాటాలకు మోసపోవద్దన్నారు. ప్రతి వర్గానికి అవకాశం ఇచ్చేది బీఆర్‌ఎస్ ఒక్కటే అన్నారు. మాటలతో మోసంచేసే కాంగ్రెస్, మతత్వ బీజేపీలు కనుమరుగయ్యే పార్టీలుగా పేర్కొన్నారు.

కులమతాలకు అతీతంగా కలిసే కుటుంబం : ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ అధికార ప్రతినిధి

గ్రామాల్లో కూలమతాలకు అతీతంగా అందరితో గౌడ కుటుంబాలు కలిసి మెలిసి ఉంటాయని ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ అధికార ప్రతినిధి మందా జగన్నాథం అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...కల్లును హానికరంగా దుష్ప్రచారం చేశారన్నారు. వేరే చెట్లను నుంచి రసాలు ఎలా వచ్చేవో అలాగే ఈత, తాటి చెట్ల నుంచి వచ్చే ద్రవాన్ని ఉదయం నీర అని తర్వాత కల్లుగా పిలుస్తారని వివరించారు.

మీ ఆశీర్వాదం ఎల్లవేళల ఉండాలి : రాష్ట్ర ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి

మీ ఆశీర్వాదం తమపై ఎల్లవేళల ఉండాలని రాష్ట్ర ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గౌడ ఆత్మీయ సమ్మేళనం ఎంతో సంతోషాన్నించిందన్నారు. ఈ ఆశీర్వాదం సీఎం కేసీఆర్, బీఆర్‌ఎస్ పార్టీతోపాటు తమపై ఎల్లవేళల ఉండాలన్నారు.

అన్నివర్గాలకు అండగా బీఆర్‌ఎస్ : ఎమ్మెల్యే బండ్ల

అన్నివర్గాల వారికి బీఆర్‌ఎస్ అండగా ఉందని ఎమ్మెల్యే బండ్ల అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఏ వర్గానికి సమస్యలు లేకుండా బీఆర్‌ఎస్ కాపాడుకుంటుందన్నారు. గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పల్లె లక్ష్మణ్ గౌడ్, జిల్లా అధ్యక్షుడు, గద్వాల వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్ పచ్చర్ల శ్రీధర్ గౌడ్, గ్రంథాయల సంస్థ జిల్లా చైర్మన్ జంబు రామన్‌గౌడ్, జెడ్పీటీసీ రాజు నాయకులు చంద్ర గౌడ్, డాక్టర్ అజయ్ కుమార్ ఉన్నారు.

మునుగాల అభివృద్ధికి కృషిచేస్తా..

ఎర్రవల్లిచౌరస్తా: తన సొంత గ్రామమైన మునుగాల అభివృద్ధికి తన వంతు కృషిచేస్తానని మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. బుధవారం ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి, ఎమ్మెల్యేలు కృష్ణమోహన్‌రెడ్డి, అబ్రహంలతో కలిసి ఇటిక్యాల మండలంలోని మునుగాల గ్రామాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామంలో గతంలో ఆయన నివాసమున్న తమ సొంత గూటిని వర్షంలో గొడుగు సాయంతో సందర్శించి కుటుంబ సభ్యులతో కలిసి గతంలో ఉన్న అప్పటిజ్ఞాపకాలను అందరితో పంచుకున్నారు. మంత్రితోపాటు ఆయా మండలాల ప్రజా ప్రతినిధులు, బీఆర్‌ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.

ఓటరు నమోదు పక్కాగా ఉండాలి


వివరాలు సేకరిస్తున్న డిప్యూటీ తహసీల్దార్

మానవపాడు: ఓటరు నమోదు ప్రక్రియ పక్కాగా నిర్వహించాలని డిప్యూటీ తహసీల్దార్ ధరణిషా సూచించారు. బుధవారం మండలంలోని చెన్నిపాడులో ఓటరు నమోదును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు.. మండలంలోని ఆయా గ్రామాల్లో మృతిచెందిన ఓట్లు ఉన్నా, డబల్ ఓటు హక్కు ఉన్నవాటిని తొలగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఐ రజానీకాంత్‌రెడ్డి, కార్యదర్శులు, సీతారామిరెడ్డి, రాజారెడ్డి పాల్గొన్నారు.

సంకల్ప యాత్రను విజయవంతం చేయాలి


పోస్టర్లను విడుదల చేస్తున్న ఉద్యోగులు

ధరూరు : ఈ నెల 16న ఆలంపూర్ నుంచి ప్రారంభమయ్యే పాత పెన్షన్ సాధన సంకల్ప యాత్ర విజయవంతం చేయాలని టీఎస్‌సీపీఎస్‌ఈయూ జిల్లా అధ్యక్షుడు బుచ్చన్న కోరారు. బుధవారం మండల పరిధిలోని ఉప్పేరు జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ సంఘాల నాయకులు వాల్‌పోస్టర్, కరపత్రాలను విడుదల చేసి మాట్లాడారు.. సీపీఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్‌చేశారు. 16న జిల్లా కేంద్రంలోని వైఎస్సార్ చౌక్‌లో ప్రారంభమమ్యే సంకల్ప యాత్రలో ఉపాధ్యాయ సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కొండాపురం ప్రతాప్, మండల అధ్యక్షుడు గజేందర్, సోమసుందర్‌రెడ్డి, కిశోర్‌చంద్ర, నారాయణ, శివ, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

గద్వాల అర్బన్: ఈ నెల 16నుంచి పాత పెన్షన్ సాధనకు చేపట్టనున్న సంకల్ప రథయాత్రకు సంబంధించిన పోస్టర్లను బుధవారం జిల్లా కేంద్రంలోని కెఎల్‌ఐ క్యాంప్‌లోని పీజేపీ సర్కిల్ పర్యవేక్షణ ఇంజనీర్ శ్రీనివాస్‌రావు, ఆర్డీఓ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ రవి చేతుల మీదుగా విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వాహక ఇంజనీరు విజయ్‌కుమార్‌రెడ్డి, టీఎన్జీఓ భీమన్న, బీజాపూర్ ఆనంద్, సీపీఎస్ నాయకులు విష్ణు, కరీం, సల్మాన్, ఆర్పిత, సుధారాణి, మస్తాన్, జయన్న తదితరులు పాల్గొన్నారు.

ఎర్రవల్లిచౌరస్తా: సీపీఎస్ ఉద్యోగుల సామాజిక భద్రత కోసం చేపట్టే సంకల్ప రథయాత్రలో భాగంగా బుధవారం ఇటిక్యాల మండల కేంద్రంలోని జెడ్పీ పాఠశాలలో హెచ్‌ఎం అమీర్ పాషా చేతుల మీదుగా వాల్‌పోస్టర్లను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎస్ నాయకులు, ఉపాధ్యాయులు, తదితరులు ఉన్నారు.

విద్యుత్ సమస్యలు తలెత్తకుండా చూడాలి


ఎస్ఈ భాస్కర్‌తో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

గద్వాల అర్బన్: విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలో విద్యుత్‌శాఖ కార్యాలయంలో ఎస్ఈ భాస్కర్‌తో కలిసి విద్యుత్ సమస్యలపై చర్చించారు. ప్రస్తుతం వర్షాకాలం నేపథ్యంలో గ్రామంలో విద్యుత్‌సమస్యలు తలెత్తకుండా చూడాలన్నారు. ముఖ్యంగా ఇంటర్మీడియట్ పోల్స్, ఎల్‌టీ లైన్ పోల్స్ తదితర సమస్యల పరిష్కారం బడ్జెట్ మంజూరు తదితర అంశాలను ఎస్ఈ దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై ఎస్ఈ స్పందించి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రతాప్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కేటీఆర్ దిష్టిబొమ్మ దహనం


అయిజలో కేటీఆర్ దిష్టిబొమ్మ దహనం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

అయిజ: టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిపై అసత్యపు ఆరోపణలు చేశారని కాంగ్రెస్ నాయకులు బుధవారం మండల కేంద్రంలో మంత్రి కేటీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి షేక్షావలి ఆచారి మాట్లాడారు.. 2004 సంవత్సరంలో అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి దివంగత రాజశేఖరరెడ్డి రైతులకు 24 గంటలు ఉచిత కరెంట్ ఇచ్చేందుకు రూ. 14 వేల కోట్లు ఖర్చుచేస్తే తెలంగాణ రాష్ట్రానికి మాత్రమే ఇప్పటి సీఎం కేసీఆర్ రూ. 22 వేల కోట్లు ఖర్చుచేస్తున్నారన్నారు. దానిని రేవంతర్ రెడ్డి నిలదీస్తే ఆయన మాటలను వక్రీకరిస్తున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దేవరాజు, మద్దిలేటి, మైనర్‌బాబు, హనుమన్న, సాంబశివుడు, నాగశిరోమణి, జయన్న, మధుకుమార్, బసవరాజు పాల్గొన్నారు.

గట్టు : రాష్ట్రంలో రైతులకు ఉచిత విద్యుత్‌ను మొట్టమొదట అమలు చేసింది స్వర్గీయ డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి అని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మహబూబ్‌పాష తెలిపారు. బుధవారం విద్యుత్ సబ్‌స్టేషన్ ఎదుట ఆందోళన నిర్వహించి, కేటీఆర్ దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గౌస్, ఎంపీటీసీ కృష్ణ, మాజీ సర్పంచ్ నర్సింహులు పాల్గొన్నారు.

కేసీఆర్ దిష్టిబొమ్మ దహనాన్ని అడ్డుకున్న పోలీసులు



గద్వాల అర్బన్: సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను కాంగ్రెస్ నాయకులు దహనం చేసేందుకు యత్నించగా.. పోలీసులు అక్కడికి చేరుకొని అడ్డుకున్నారు. బుధవారం జిల్లా కేంద్రంలో నది అగ్రహారం రోడ్డులోని విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద కాంగ్రెస్ బైఠాయించి ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి మాట్లాడిన వ్యాఖ్యాలను బీఆర్‌ఎస్ వక్రీకరించి రేవంత్ రెడ్డిని బద్నాం చేసేందుకు కుట్రలు పన్నుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీని ప్రజాక్షేత్రంలో ఎదుర్కొలేకనే ఇలాంటి మోసపూరిత వ్యాఖ్యలను చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు వెంకటేష్, కాంగ్రెస్ నాయకులు శివరాజు, జహంగీర్, జమాల్, ప్రసాద్, సునీల్ తదితరులు ఉన్నారు.

పాఠశాలకు ప్రింటర్ వితరణ


ప్రింటర్‌ను అందజేస్తున్న బల్గెర శివారెడ్డి

గట్టు : మండల పరిధిలోని మాచర్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు బుధవారం బీజేపీ మండల అధ్యక్షుడు బల్గెర శివారెడ్డి కంప్యూటర్ ప్రింటర్‌ను వితరణ చేశారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం నర్సింహులు, ఉపాధ్యాయులు రవిప్రకాష్, రఘు తదితరుల సమక్షంలో బల్గెర శివారెడ్డి ప్రింటర్‌ను అందజేశారు. ఉపాధ్యాయులు దాతకు కృతజ్ఞతలు తెలియజేశారు. వీరశేఖర్‌గౌడ్, బలరాం, నాగన్న పాల్గొన్నారు.

కొనసాగుతున్న కార్మికుల సమ్మె


అలంపూర్‌లో మంత్రికి వినతిపత్రం అందజేస్తున్న పంచాయతీ కార్మికులు

అలంపూర్ : పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి నర్సింహ అన్నారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయం వద్ద పంచాయతీ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె బుధవారంతో ఏడోరోజుకు చేరింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పంచాయతీ కార్మికుల డిమాండ్లను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్మికులు పాల్గొన్నారు.

మంత్రికి వినతి..

తమ సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయాలని గ్రామ పంచాయతీ కార్మికులు, సీఐటీయూ నాయకులు మంత్రికి విన్నవించారు. శ్రీజోగుళాంబ, బాలబ్రహ్మేశ్వర స్వామి వారి ఆలయాలను మంత్రి శ్రీనివాస్ గౌడ్ బుధవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా సమ్మె చేపడుతున్న కార్మికులు, సీఐటీయూ నాయకులు మంత్రిని కలిసి వినతి పత్రం అందజేశారు.

శాంతినగర్ : గ్రామ పంచాయితీ కార్మికుల సమస్యలు నెరవేర్చాలని వడ్డేపల్లి ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో చేపట్టిన నిరవధిక సమ్మె బుధవారంతో ఏడో రోజుకు చేరింది. ఈ సందర్భంగా పంచాయతీ కార్మికులు ఒంటికాలిపై నిల్చుని నిరసన తెలిపారు. సమ్మెకు పీడీఎస్‌యూ, ఐఎఫ్‌టీయూ నాయకులు సంఘీబావం తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్మికుల సంఘం అధ్యక్షుడు మధు, శాంతిరాజు, కళ్యాణ్, ప్రకాశం, శ్రీనివాసులు, తిమ్మప్ప, రత్నమన్న, కార్మికులు పాల్గొన్నారు.

ఎర్రవల్లిచౌరస్తా: ఇటిక్యాల మండల కేంద్రంలోని ప్రజా పరిషత్ కార్యాలయం ఎదుట పంచాయతీ కార్మికులు చేపట్టిన నిరవదిక సమ్మె బుధవారంతో ఏడో రోజుకు చేరుకుంది. జీపీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించి.. వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జీపీ కార్మికులు, తదితరులు ఉన్నారు.

ధరూరు : పంచాయతీ కార్మికులను జీఓ నెంబర్ 60 ప్రకారం వేతనాలు పెంచాలని డిమాండ్ చేస్తూ పంచాయతీ కార్మికుల సమ్మె కొనసాగింది. ఈ కార్యక్రమంలో కార్మికులు ముంతనాగన్న, సవారన్న, చంద్రాములు, హన్మంతు, దేవరాజు, దేవసాయం, నరేష్, సతీష్, రవికుమార్ పాల్గొన్నారు.

మల్దకల్ : మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట పంచాయతీ కార్మికులచేపట్టిన సమ్మెలో భాగంగా బుధవారం కార్మికులు ఒంటికాళ్లపై నిలబడి నిరసన చేశారు. పంచాయతీ కార్మికులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బస్సు ఏర్పాటు..



సాక్షి ఎఫెక్ట్..

ఉండవెల్లి: మండలంలోని మారమునగాల గ్రామం నుంచి విద్యార్థుల కోసం బస్సులు లేక పాఠశాలలకు రాలేని పరిస్థితిని సాక్షిలో పాఠశాలలకు వెళ్లేదెలా..? అనే శీర్షికను గత నెల 14న ప్రచురితమవడంతో డీఎం స్పందించి బుధవారం ఉదయాన్నే విద్యార్థులకు, ప్రజలకు బస్సు సౌకర్యం కల్పించారు. విద్యార్థులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

ఎరువుల నమూనాల సేకరణ



మానవపాడు: మండలంలోని జల్లాపురం, మానవపాడు గ్రామాల్లోని రసాయనిక ఎరువుల దుకాణాలను బుధవారం మండల వ్యవసాయ అధికారి సుబ్బారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లోని రసాయనిక ఎరువుల నాణ్యతకోసం నమూనాలను సేకరించి హైదారాబాద్‌లోని ల్యాబ్‌కు తరలించారు. అదేవిధంగా ఫర్టిలైజర్ దుకాణంలోని రికార్డులను పరిశీలించారు. స్టాక్‌వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది, ఎరువుల దుకాణదారుల యాజమానులు పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్యే రాక

ధరూరు : మండల కేందలోని జెడ్పీ ఉన్నతపాఠశాల విద్యార్థులకు గురువారం ఉదయం 9.30గంటలకు ఉచిత బస్‌పాసుల పంపిణీకి ఎమ్మెల్యే బండ్ల వస్తున్నట్లు పాఠశాల జీహెచ్‌ఎం ప్రతాప్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

హరినామస్మరణతో జీవనాన్ని పెంపొందించుకోవచ్చు

ధరూరు : హరి నామస్మరణతో జీవనాన్ని పెంపొదింపజేసుకోవచ్చుచని వీహెచ్‌పీ నాయకులు మునగాల సంజీవయ్య, ధర్మారెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని కోతులగిద్దలో భాగవత సప్తాహంలో భాగంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరైనట్లు ఆలయ కమిటీ సభ్యులు శ్రీనివాసరావు తెలిపారు. ప్రతిరోజూ ఉదయం 7గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు ఈ కార్యక్రమానికి భక్తులు హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ సభ్యులు మునగాల సత్యప్రకాష్, రామాపురం ఈశ్వరయ్య, సత్యన్న, నర్సింహులు, ధర్మవరం శేఖర్‌రెడ్డి, సత్యన్న, రంగన్న, ఆటో రాములు తదితరులు పాల్గొన్నారు.

విద్యాసంస్థల బంద్ విజయవంతం


విద్యార్థులతో మాట్లాడుతున్న విద్యార్థి సంఘం నాయకులు

ధరూరు : రాష్ట్ర వ్యాప్తంగా ప్రైవేట్ విద్యాసంస్థల్లో అధిక ఫీజుల దోపిడిని నిరసిస్తూ ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘాలు ఇచ్చిన పిలుపు మేరకు మండలంలో విద్యాసంస్థల బంద్ విజయవంతమైంది. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు బుధవారం ఉదయం విద్యార్థి సంఘాల నాయకులు పాఠశాలల్లో విద్యార్థులకు దోపిడిపై వివరించి తరగతులను బహిష్కరించారు. విద్యా సంస్థలు విచ్చలవిడిగా ఫీజులు వసూలు చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కో -కన్వీనర్ హనుమేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ బత్తలయ్య తదితరులు పాల్గొన్నారు.

మల్దకల్ : మండల కేంద్రంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలను పీడీఎస్‌యూ విద్యార్థి సంఘం నాయకులు బంద్ చేయించారు. రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు బుధవారం ప్రభుత్వ విద్యారంగ సంస్థలను బంద్‌చేయించి మాట్లాడారు.. కార్పొరేట్ సంస్థలలో ఫీజులను నియంత్రించే చట్టం తీసుకురావాలని,ఫీజురీయంబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలన్నారు. నాయకులు హ లీం పాష, ప్రవీణ్, తిరుమలేష్, వీరశేఖర్, రాజు, హన్మంతు, శివ, పరుశరాముడు, తిరుమల్ పాల్గొన్నారు.

గట్టు : విద్యారంగ సమస్యల పరిష్కారంకోసం మండలంలో విద్యాసంస్థలను బంద్ చేయించారు. పీడీఎస్‌యూ, ఎస్ఎఫ్ఐల ఆధ్వర్యంలో సంఘం నాయకులు పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థుల చేత తరగతుల బహిష్కరింప చేశారు. ప్రభుత్వం విద్యారంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని విద్యార్థి సంఘం నేతలు డిమాండ్ చేశారు.

రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలపై ఆందోళన


రేవంతర్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

అయిజ: మండలంలోని వెంకటాపురం స్టేజీవద్ద బుధవారం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్‌వీ జిల్లా కోఆర్డినేటర్ పల్లయ్య మాట్లాడారు.. సీఎం కేసీఆర్ రైతులకు 24గంటలు ఉచిత కరెంట్ ఇస్తుంటే మూడుగంటలు సరిపోతుందని రేవంత్‌రెడ్డి అనడాన్ని ఖండిస్తున్నట్లు తెలిపారు. బీఆర్ఎస్ నాయకులు ఉరుకుందు, భరత్, ప్రకాష్, లక్ష్మన్న, పరశురాముడు, రవి, చిన్న, రమేష్, రాముడు, నర్సన్న పాల్గొన్నారు.

కేటీదొడ్డి: టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై జెడ్పీటీసీ రాజశేఖర్, మండల అధ్యక్షుడు ఉరుకుందు మండిపడ్డారు. మండల కేంద్రంలోని బుధవారం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మదహనం చేశారు. నాయకులు చక్రదర్. హనుమంతు, కొండన్న, తదితరులు పాల్గొన్నారు.

ధరూరు : టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలను నిరసిస్తూ దిష్టి బొమ్మ దహనం చేశారు. బుధవారం మండల కేంద్రంలోని వైఎస్సార్ చౌరస్తాలో జెడ్పీటీసీ పద్మావెంకటేశ్వర్‌రెడ్డి, ఎంపీపీ నజీమున్నీసా బేగం ఆధ్వర్యంలో దిష్టిబొమ్మను దహనం చేశారు. మండల నాయకులు శ్రీనివాస్‌రెడ్డి , వెంకటేశ్వరెడ్డి, విక్రమ్‌సింహారెడ్డి, షాకీర్, ఈదన్న, తదితరులు పాల్గొన్నారు.